

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 3 | జూలై | 2025 | పేజీలు : 18




# జనగణన ప్రక్రియ

## గెజిట్ నోటిఫికేషన్ విడుదల



# డేట్ ఫిక్స్

మేడారం మహాజాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు మహా జాతర

28న సారలమ్మ తల్లి, 29న సమ్మక్క తల్లుల రాక

30న మేడారం గద్దెలపై

కొలువు తీరనున్న ఇద్దరు తల్లులు

31న వనదేవతల వనప్రవేశం

తేదీలు ఖరారు చేసిన పూజారులు

తాడ్వాయి, జులై 2 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం మహా జాతర తేదీలను పూజారులు ప్రకటించారు. మేడారం జాతరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర మిగతా 2లో..

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 02, మేజర్ న్యూస్: జనగణనకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. ఇప్పటికే కేంద్రంగెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా ఈ ప్రక్రియను ప్రారంభించేందుకు రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకుల కార్యాలయం సన్నద్ధమవుతుంది. జన గణన ప్రక్రియను ఈసారి డిజిటల్ విధానంలో చేపట్టి ఎవరికి వారే వ్యక్తిగత మిగతా 2లో..

రెండు దశల్లో కొనసాగనున్న ప్రక్రియ

తొలి విడతలో ఇళ్ల జాబి తా గుర్తింపు

మలి దశలో జనాభా వివరాల సేకరణ

---

ఉగ్రామాతగ, శివదూతీ మాతగా దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

ఏడవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు



2 లో



# సారు మా రోడ్డును బాగు చేయండి

రోడ్డుపై నడవలేక పోతున్నాం

అధికారులను వేడుకుంటున్న విద్యార్థులు

చిన్న వర్షానికే చిత్తడిగా మారుతున్న పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డు

మార్కెట్ యార్డు లారీలు వెళ్లడంతో భారీ గుంతలు

పదేళ్లుగా మారని రోడ్డు పరిస్థితి

రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలకు ఎవరు వెళ్తారని తల్లితండ్రుల ఆవేదన

7 లో

# ఫోర్జరీ సంతకాలతో తారుమారు..!

పంచాయతీ కార్యదర్శుల తప్పుడు సంతకాలతో ఓనర్ షిప్ సర్టిఫికెట్లు

ప్లాట్లు, ఇండ్లు టార్గెట్ గా సాగుతున్న మోసాలు

ఏసీబీ దాడులు జరిగిన మారని తీరు

కండ్లు మూసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తున్న అధికారులు

పంచాయతీ కార్యదర్శులు ఫిర్యాదు చేసినా డోంట్ కేర్..!



2 లో

# కిషన్ రావుపల్లి అటవీ మార్గానికి మోక్షం



3 లో




## ఉగ్రామాతగ, శివదూతీ మాతగా

## దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, జూలై02, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంబరి నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం నాటికి శాకంబరి నవరాత్ర మహోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నాలుగు గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి 'ఉగ్రా మాత' నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని 'శివదూతీమాత' గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభ ప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశ మహా విద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. అమ్మవారిని ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్ధకులు భద్రకాళి శేషు తెలిపారు. వర్షం కురుస్తున్నా కూడా భక్తులు దేవాలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఆలయ ఈఓ శ్రీమతి శేషుభారతి తదితరులు పర్యవేక్షించారు.

# డేట్ ఫిక్స్

## మేడారం మహాజాతర తేదీలు ఖరారు



మొదటి పేజీ తరువాయి..

తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరుగనుంది. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. తొలిరోజు జనవరి 28న సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి సారలమ్మను, గోవింద రాజు, పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో మేడారం మహాజాతర మొదలవుతుంది. రెండో రోజు 29న సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు. 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మహా జాతరను నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో పూజారుల అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, కొక్కెర కృష్ణయ్య, కాక సారయ్య, మునిందర్, అరుణ్, భోజరావు, కాక కిరణ్, నర్సింగరావు, పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి..

వివరాలను యాప్‌లో నమోదు చేసేందుకు అవకాశం కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. 2027 మార్చి ఒకటి నాటికి రెండు దశల్లో ఉమ్మడి జిల్లాలో జనాభా లెక్కలు సేకరించనున్నారు. తొలి దశలో ఇళ్ల జాబితాను వెలువరించి రెండో దశ లో జనగణన చేపట్టనున్నారు. చివరగా 2011లో దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలు చేపట్టారు. మరలా 2021 లో నిర్వహించాల్సి ఉండగా కరోనా కారణం గా జనగణన చేపట్టలేదు. దీంతో పదేళ్ల కు ఒకసారి చేపట్టాల్సిన జనగణన ప్రక్రియ నాలుగేళ్లు అలస్యమైంది. జనగణన చేపట్టేందుకు ఇటీవల ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జిల్లా యంత్రాంగం జనగణనకు సన్నద్ధం కానుంది. ప్రభుత్వం ఈ సారి జనగణనతో పాటు కులగణన, జాతీయ పౌర పట్టిక ఒకేసారి చేపట్టాలని నిర్ణయించింది.

### రెండు దశల్లో కొనసాగనున్న ప్రక్రియ

జనగణ నకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్, డిఆర్ఓ, సిపిఓ తో సహా రాష్ట్ర ప్రభుత్వం నియమించే మరో అధికారితో జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తారు. మండల స్థాయిలో తహశీల్దార్ జనగణన అధికారిగా వ్యవహరిస్తే అసిస్టెంట్ స్టాటికల్ సహాయకుడిగా



ఉంటారు. ఎన్యూమరేటర్ల ను ఉపాధ్యాయునులనే నియమిస్తారు. నియమించిన ఎన్యుమరేటర్లంతా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రశ్నావళి ఆధారంగా జనగణన చేపట్టానున్నారు. అయితే ఎన్యుమరేటర్ల ను నియమించి వారికి శిక్షణ ఇవ్వనున్నారు. 150 గృహాలకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున నియమించి శిక్షణ ఇవ్వ నున్నారు. ఆరుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమిస్తారు. వీరంతా మొదట వారికి అప్పగించిన గ్రామాల్లో ఇళ్ల ను గుర్తిస్తారు. వారి పరిధిలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఈ గృహాల్లో ఎన్ని కుటుంబాలు నివశిస్తున్నాయనేది పూర్తి డేటాను మొదట సేకరించనున్నారు. ఆ తరువాత ఇంటింటికి తిరిగి జనాభా వివరాలు సేకరిస్తారు.

# ఫోర్జరీ సంతకాలతో తారుమారు..!




భీమదేవరపల్లి, జూలై 02 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలో పంచాయతీ కార్యదర్శుల సంతకాల ఫోర్జరీతో ప్లాట్లు.. ఇండ్ల ఓనర్ల పేర్లు తారుమారవుతున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ తతంగం రోజు రోజుకు పెరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భీమదేవరపల్లి మండలంలో డబ్బులు అవసరం ఉన్నవారు తమ అవసరాల కోసం ఇతరుల ఖాళీ ప్లాట్లు, ఇండ్లను గుర్తించి వాటికి సంబంధించిన బై నంబర్లతో రసీదులు, ఓనర్ షిప్ సర్టిఫికెట్లను తీసుకొని రుణాలను పొందుతున్నారు. ఇందుకోసం ఆయా ఫైనాన్స్ కంపెనీల ఉద్యోగులు, కొంతమంది దళారులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు పెరిగిపోతుండడంతో రోజు రోజుకు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి.

### స్టాంపుల తయారీ.. పంచాయతీ సెక్రటరీల సంతకాల ఫోర్జరీలు

ఈ రకమైన మోసాలకు తెరలేపుతున్న వారు ఆయా గ్రామాలకు సంబంధించిన రౌండ్ సీల్, పంచాయతీ కార్యదర్శుల స్టాంప్స్ తయారు చేసుకుంటున్నారు. డాక్యుమెంట్లపై అవసరమైన ముద్రలు వేసి పంచాయతీ కార్యదర్శుల సంతకాలు ఫోర్జరీ చేస్తున్నారు. పలు రకాల పత్రాలు సృష్టించి రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్లాట్లు, ఇండ్లను తమ పేర్ల మీదుగా, లేదా ఇతరుల పేర్ల మీదుగా రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. అనంతరం వాటిని ప్రైవేటు కంపెనీల వద్ద ఉంచి అవసరమైన మేరకు రుణాలు పొందుతున్నట్లు తెలుస్తోంది. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ సమయంలో ఓనర్ షిప్ సర్టిఫికెట్ లేకుంటే దానిని తయారు చేసినందుకు సుమారు రూ.10 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం మేరకు తెలిసింది.

### ఏసీబీ దాడులు జరిగినా.. మారని తీరు

భీమదేవరపల్లి రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించిన అధికారుల తీరు మాత్రం మారడం లేదు. మళ్లీ కార్యాలయంలోకి డాక్యుమెంట్ రైటర్లు వెళ్లి అక్రమ వసుళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీల అనంతరం ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదనే విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించే రోజు పలువురు డాక్యుమెంట్ రైటర్లు పరారీలో ఉన్నారు. హనుమకొండకు చెందిన ఓ మహిళా డాక్యుమెంట్ రైటర్ వద్ద ఆరోజు పెద్ద మొత్తంలో డబ్బులు ఉండడంతో వెంటనే అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం మేరకు తెలిసింది. అక్రమ రిజిస్ట్రేషన్లలో సదరు మహిళా డాక్యుమెంట్ రైటర్ ది అందె వేసిన చేయి. ప్రతిరోజు జరిగే రిజిస్ట్రేషన్లలో దాదాపుగా ఆమెకు సంబంధించిన డాక్యుమెంట్లే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఏది ఏమైనా స్టాంపుల తయారీ, సంతకాల ఫోర్జరీలు, ఫేక్ సర్టిఫికెట్లు, అక్రమ వసూళ్లతో భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం విరాజిల్లుతోందని బాహాటంగానే చర్చించుకుంటున్నారు.



### బట్టబయలైన ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం..

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని తెలిసిన సంబంధిత అధికారులు కండ్లు మూసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. గతంలో ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం బయటపడింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సంతకాలతో ఓనర్ షిప్ సర్టిఫికెట్, రసీదులు సృష్టించారు. ఈ వ్యవహారంలో సదరు పంచాయతీ కార్యదర్శి పోలీస్ స్టేషన్ లో సైతం ఫిర్యాదు చేశాడు. అనంతరం విషయం బయటికి పొక్కకుండా చేసి, రాజీ కుదిర్చారు. ఈ మొత్తం వ్యవహారం వెనక డాక్యుమెంట్ రైటర్ల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది.

# కిషన్ రావుపల్లి అటవీ మార్గానికి మోక్షం



## కంఠాత్మకూర్ గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం

నడికూడ, జులై 3, మేజర్ న్యూస్ సూర్య: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నడికూడ మండలం లోని కంఠాత్మకూర్ గ్రామపంచాయతీ నందు ఫిట్టింగ్ ప్లాంటింగ్ మరియు మొక్కల పంపిణీ కార్యక్రమమును నడికూడ మండల ప్రత్యేక అధికారి బక్కి నవీన్ కుమార్ , నడికూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గజ్జెల విమల బుధవారం చేపట్టారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లు నందు మొక్కలు నాటడం జరిగింది. మండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఇంటికి ఒక మొక్క నాటండి, ఆక్సిజన్ శాతాన్ని పెంచండి కాలుష్య రహిత సమాజం కోసం పాటు పడుదాం. అని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండుటకు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునుటకు హాజరై న వారికి తగు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి వర్షాలు పడు తున్నాయని ఈ సమయంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని దానిద్వారా పర్యావరణం బాగుపడు తుందని అన్నారు.కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవి , ఏపీవో విద్యావతి, పంచాయతీ కార్యదర్శి భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్స్,ఫీల్ అసిస్టెంట్,ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, లైన్ డిపార్ట్మెంట్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కిషన్రావుపల్లి టూ భూపాలపల్లి రోడ్డు కు హద్దులు

### మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు

### హద్దులు వేసిన ఫారెస్టు అధికారులు

### ఫలించనున్న చిరకాల వాంఛ

### మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

మల్హర్, జూలై 02 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండలంలోని







కిషన్రావుపల్లి టూ భూపాలపల్లి అటవీ మార్గం ద్వారా నూతన రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కిషన్రావు టు భూపాల్ పల్లి వరకు బుధవారం ఫారెస్ట్ అధికారులు ఎఫ్డీఓ అప్పుల కొండయ్య, భూపాలపల్లి జిల్లా రేంజర్ నరేష్, కొయ్యూరు రేంజ్ అధికారి రాజేశ్వర్ రావు, ఆర్అండ్.బి ఏఈ అవినాష్ తో కలిసి రోడ్డు ఫారెస్టు లో హద్దులు నిర్ణయించారు. దీంతో భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషి తో రోడ్డు మార్గం సుగమం కాబోతున్న నేపథ్యంలో మండల ప్రజల చిరకాల వాంఛ పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వేస్టేషన్లో తనిఖీలు చేపట్టిన డ్రగ్ కంట్రోలింగ్ టీం



కాజీపేట, జులై 02, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలాలతో కాజిపేట్ రైల్వే స్టేషన్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఇన్స్పెక్టర్ సతీశ్, ఆర్.ఐ శివ కేశవులు, కాజీపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ కి నీటి కొరత తీర్చిన మాజీ ఎమ్మెల్సీ కొండా

గీసుగొండ జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్లో మంచినీటి కొరత ఉందని మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు,యాజమాన్యం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పాఠశాలలో చదువుకునే విద్యార్థినులకు ఇబ్బంది కలగకూడదని ఆలోచించి పాఠశాల ఆవరణలో సొంత ఖర్చులతో బోర్వెల్ వేపించి మోటర్ ఏర్పాటు చేపించారు.దీనికిగాను స్కూల్ యజమానం సమస్య చెప్పగానే వెంటనే సమస్యను తీర్చిన కొండా మురళీధర్ రావుకు పాఠశాల విద్యార్థులు, యజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రడంభరత్ మోడల్ స్కూల్ గర్ల్ హాస్టల్ ఇంచార్జ్ ఎస్.ఓ,ఉపాధ్యాయులు,హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.



# విద్యార్థినుల చేరిక నమోదును పెంచాలి

### ఇంటర్ తరగతుల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

### నాణ్యమైన భోజనం తో పాటు

### నాణ్యమైన విద్య ను అందించాలి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్





నర్మెట, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: నాణ్యమైన భోజనంతోపాటు నాణ్యమైన విద్యను అందించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ నర్మెట్ట మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్ అడ్మిషన్ల నమోదును అడిగి తెలుసు కున్నారు. మెనూ నిర్వహణ, స్నాక్స్ పరిశీలించిన



అనంతరం, స్టోర్ రూమ్ ను సందర్శించి , వస్తు సామగ్రి పరిశీలించారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన వాటర్ హీటర్ వినియోగాన్ని పరిశీలించారు. కొత్తగా చేరిన విద్యార్థులతో మాట్లాడి కె.జి.బి.వి.పై అవగాహన కల్పించారు. మెరుగైన వసతులపై ప్రేరణ ఇచ్చి నిర్వహణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ నిర్వహణ పటిష్టంగా చేపట్టాలన్నారు. భోజనం నాణ్యతగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది అందుబాటులో ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, ఎం.ఈ.ఓ ఐలయ్య, ఎంపిడిఓ అరవింద్ చౌదరి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి, రజిత ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు

తొర్రూర్ జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర కార్మిక , గనుల శాఖ మంత్రి ఎంపికైన శుభ సందర్భంగా వివేక్ వెంకటస్వామిని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర, ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామి ఉన్న అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకత్వంలో ఐక్యత అవసరమని, అందులో ఝాన్సీ రెడ్డి పాత్ర ప్రాముఖ్యతను ఆయన ప్రశంసించారు.

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

### ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్





హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ ప్రారంభించారు.భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్, మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు.ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయని, నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, తో పాటు జోనల్కు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 2,మేజర్ న్యూస్ (సూర్య): బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్– 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ





పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు.ఆపరేషన్ ముస్కాన్–24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించిన్నట్లు తెలిపారు.డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు,బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు. అనంతరం జూలై 1– 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ – గీఐ ,అనే పోస్టర్ ను ఆవిష్కరించారు.చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న చైల్ హెల్ప్ లైన్ నెంబర్స్1098,112 సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఆన్‌లైన్ జీరో పర్మిట్ విధానం అమలు

### టీజీఎండీసీ ద్వారానే ఇసుక కొనుగోలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య,ప్రతినిధి , జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లో ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టమ్ని పక్కాగా అమలు చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టం, టీజీ ఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీ ఎండిసి, ఇరిగేషన్ పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా పైన ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి చిన్న తరహా ఖనిజాలైన కంకర, మట్టి, ఇసుక కోసం ఆన్లైన్ జీరో పర్మిట్విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారు





లను కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్ జీరో పర్మిట్ ను అధికారులు తప్పకుండ అమలు చేయాలని, ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరో పర్మిట్ కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆమోదించాలన్నారు.తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం వల్ల ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుందన్నారు. వివిధ నిర్మాణాలకు ఇంజనీరింగ్ శాఖలకు ఎంత మేరకు ఇసుక అవసరంఅవుతుందో వివరాలను విధిగా టీజీ ఎండిసికి సమర్పించాలని తెలిపారు. ఎక్కడ కూడా ఇష్టారీతిన ఇసుకను, చిన్న తరహా ఖనిజాలు తీయకుండాఅధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం,అనుమతులు ఉండాలని పేర్కొన్నారు. వర్ష కాలం ప్రారంభం అయినందున ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రహదారుల రిపేర్ లు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మైనింగ్ శాఖ ఏడి విజయ్ కుమార్ ,వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సాగును పెంచాలి

**జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగుకు మెండుగా అవకాశాలు**

**రైతులకు ఖర్చు తగ్గించే పంట ఆయిల్ ఫామ్**

**పంట మార్పిడి రైతులకు అధిక ఆదాయాన్ని ఇస్తుంది**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




జనగామ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు అధిక ఆదాయాన్ని వనగూర్చే ఆయిల్ ఫామ్ సాగును పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంపుపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సంబంధిత ఉద్యానవన వ్యవసాయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3,500 వందల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశం ఉందని తెలిపారు. ముందుగా గుర్తించిన 700 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 2800 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా లక్ష్యాలు రూపొందించుకొని ఫలితాలు సాధించాలన్నారు. పంట



మార్పిడి విధానం రైతులకు లాభం చేకూరుస్తుందని రైతులకు తెలుపాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొరత సృష్టించకుండా ఫెర్టిలైజర్స్ షాపులను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. ఎరువుల ధరల పట్టిక ఏర్పాట్లను పరిశీలించాలని పేర్కొన్నారు. స్టాక్ ను పరిశీలించాలన్నారు. రిజిస్టర్లను పరిశీలించి, రైతు వివరాలను సెల్ నెంబర్ తో సహా నమోదు చేయించాలన్నారు. ఫెర్టిలైజర్స్ తనిఖీ చేసిన ఫోటోలను వాట్సాప్ గ్రూప్ లో పంపించాలని తెలిపారు. రైతులకు పంట దిగుబడితో అధిక లాభాలను చేకూర్చే ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు.ఆయిల్ ఫామ్ తోటల సాగు పై సందేహాలను నివృత్తి పరిచేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుతో రాణిస్తున్న రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భూగర్భ జలాలను పరిరక్షించేందుకుగాను జిల్లాలోని ప్రతి రైతు వేదికలో సోకు పిట్ తప్పనిసరిగా నిర్మించాలన్నారు. పెండింగ్ కేవైసీ పూర్తి చేయాలని, ఆధార్ అప్డేట్ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ శంకర్, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు, ఏఈఓ లు, ఆయిల్ ఫెడ్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# ఆస్కి డైరెక్టర్ ను కలిసిన కమిషనర్

**మర్యాద పూర్వకం గా కలిసి పూలమొక్క అందజేత**

వరంగల్ టౌన్, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) డైరెక్టర్ డా.జనార్ధన రెడ్డి ని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నేపద్యం లో డైరెక్టర్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు బల్దియా కు శానిటేషన్ విభాగం లో ఆస్కి సాంకేతిక సహకారం అందిస్తున్నందున అట్టి ప్రాజెక్ట్ ల గురించి చర్చించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వివిధ శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు సందర్శించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు చికున్ గున్యా, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల బారీన పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్లలో వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని, సంబంధిత ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇవ్వాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉపయోగకరంగా లేని వస్తువులు ఉన్నట్లయితే తీసేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని ఎంఈఓ లు, మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీజనల్ వ్యాధులకు సంబందించిన కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటుగా వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయాలన్నారు. నీరు నిల్వ ఉండి లార్వా వృద్ధి చెందకుండా నిరోధించాలన్నారు. గ్రామపంచాయతీలలో ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు కనీసం ఒక వార్డును తనిఖీ చేసి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థల్లో మంచినీటి వసతి, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించాలన్నారు. వంట చేసే ప్రదేశంతో పాటు వంట వడ్డించే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి గురువారం పరిసరాలను పరిశీలించాలని, ఏవైనా నీటి నిల్వలు ఉన్నట్లయితే తీసివేయాలన్నారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వందరోజుల ప్రణాళికను రూపొందించి 24/7 పనిచేయనున్నట్లు తెలిపారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యల గురించి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. సీజనల్ వ్యాధుల అంశం అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, నిర్మాణ సామగ్రి రేట్లు, వన మహోత్సవం, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ట్రైనింగ్ గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపన

చెన్నారావుపేట, జూలై 2, మేజర్ న్యూస్ సూర్య : నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నమని, డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రతిపాదికన చేపడుతున్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెన్నారావుపేట ప్రధాన రహదారి నుండి తిమ్మరాయనిపాడు క్రాస్ రోడ్డు చంద్ర తండా వరకు పూర్తయిన నిర్మాణ పనులకు,బీటీ రోడ్డు 4 కోట్ల 50 లక్షల వ్యయం తో పాపయ్య పేట నుండి అయోధ్య నగర్ వరకు , రెండు కోట్ల 10 లక్షల వ్యయంతో అమీనాబాద్ నుండి దీక్షకుంట వరకు , రెండు కోట్ల 60 లక్షల తో ఎల్లయ్య గూడెం నుండి బాపునగర్ వరకు, 2 కోట్ల 90 లక్షలతో ఎల్లాయిగూడెం నంబర్ 2 కాలనీ నుండి ఆవు సలి తండా వరకు, నాలుగు కోట్ల 50 లక్షలతో పాపయ్యపేట నుండి అయోధ్య నగర్ వరకు, 90 లక్షల వ్యాయాతో అమీనాబాద్ నుండి శంకరమ్మ తండా వరకు, జల్లి గ్రామం నుండి లింగగిరి రోడ్డు విస్తరణ పనులకు , 1 కోటి 50 లక్షల వ్యయంతో ఈర్య తండా గీ రోడ్డు నుండి బాల్య నాయక్ తండ వరకు, 1 కోటి రూపాయల వ్యయంతో గొల్లపల్లి నుండి ఈర్య తాండ వరకు పూర్తయి, కొన్ని






చేపట్టబోయే సిసి రోడ్ల నిర్మాణ పనులకు నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం , అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, నర్సంపేట నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్ర గామి నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తామని, సిసి రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానౌద్, సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ కేతుడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, తప్పట రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, నన్ను మాస వీరస్వామి గౌడ్,జోరు వీరయ్య, సీనియర్ నాయకులు బొంత శ్రీనివాస్, పోలేపల్లి బిక్షపతి, కుండే కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ ననుమాస కరుణాకర్, చెవ్వ వెంకటేశ్వర్లు, భాస్కర్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వం**

**నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి**

**కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 02 మేజర్ న్యూస్:కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, పసునూటి రాజేందర్, బడి తల సమ్మయ్య, కంపేటి రాజయ్య లు పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియాలోని కెటికె ఓసి2, కేటీకే ఓసి3లో ఫిట్ సెక్రటరీలు తోట రామ్ చందర్, మధు గాని విజేందర్ ల అధ్యక్షతన నిర్వహించిన ద్వార (గేట్ మీటింగ్) సమావేశాలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా బిజెపి ప్రభుత్వం విభజించి కార్మిక హక్కులను హరించి వేస్తుందని వారు మండిపడ్డారు. ఇలాంటి కార్మికులకు హాని చేసే నల్ల చట్టాలను కేంద్రం వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు భూపాలపల్లి ఏరియాలోని కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని సార్వత్రిక ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు టోకెన్ సమ్మెతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి కార్మిక శక్తి ఏంటో నిరూపించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మోట పలుకుల రమేష్,సింగ్, చేరాలు,మధుకర్ రెడ్డి జోగబు చ్చయ్య తదిత రులు పాల్గొన్నారు.




## ప్రజలకు అందుబాటులో ఉంటూ

# మెరుగైన సేవలందించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్**

టేకుమట్ల జూలై 02 మేజర్ న్యూస్ సూర్య :ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి



తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం



మోపాలని స్థానిక ఎస్ఐ సుధాకర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పి అ.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్ , టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్, ఇఇ ఫసియుద్దిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# సారు మా రోడ్డును బాగు చేయండి



గణపురం జులై 02 మేజర్ న్యూస్ సూర్య: సారూ మా రోడ్డును బాగు చేయండని మోడల్ పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు వేడుకుంటున్నారు. మామూలు వర్షానికే రోడ్డుపై గుంతల్లో భారీగా నీరు నిలిచి కాలినడకన వెళ్లడం కూడా కష్టంగా మారుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పాఠశాలల కాంప్లెక్స్ లకు వెళ్లే రోడ్డు పరిస్థితిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని బడిబాట కార్యక్రమం తో పాటు వాడవాడలా తిరిగి ప్రచార నిర్వహిస్తున్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలలో



చేరితే పరిస్థితి ఎలా ఉందో మోడల్ పాఠశాలకు వెళ్లే రహదారిని చూస్తే అర్థమవుతుంది. ప్రధాన రహదారి నుండి సుమారు కిలోమీటర్ కూ పైగా ఉండే ఈ రోడ్డు మామూలు వర్షానికే చిత్తడిగా మారుతుంది. గత పది సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం పట్టించుకోవడం లేదు. భారీగా గుంతలు పడి గుంతల్లో నీరు నిలిచి ఉండడంతో తరచూ ప్రమాదాలు జరగడంతో పాటు నడవలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా మార్కెట్ యార్డుకు ధాన్యం లోడుతోవెళ్లే భారీ



లారీల వల్ల రోడ్డు పగిలిపోయి గుంతల మయమవుతుంది. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులు చేసి కాలినడకన వెళ్లేందుకైనా అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

**గతంలో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు పరిస్థితిపై బురదమయమైన రహదారిపై ఆ కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులతో కలిసి నాట్లు వేసి నిరసన తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు కనీసం రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టలేదు. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కూడా రోడ్డు పరిస్థితి మారకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వేడుకుంటున్నారు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన శాయిపేట్ కు చెందిన నూక రాజేష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తేదీన నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మరో మారు నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ గల నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో వరుసగా చైను స్నాచింగ్ లకు పాల్పడుతున్న క్రమంలో మట్టెవాడ, సుబేదారి హన్మకొండ, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏడు కేసులు నమోదు అయి అరెస్టు అయినట్లు తెలిపారు. సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని నకిలీ విత్తనాలు విక్రయానికి పాలుపడుతునట్లు సీపీ వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇదే క్రమంలో నేడు రెండవ పిడి యాక్ట్ నమోదు చేశామని అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# విచారణ పేరుతో వచ్చిన అధికారిపై గ్రామస్థుల ఆగ్రహం

### హసన్పర్తి ఈటిసి ప్రిన్సిపాల్ విజయ నాయక్ పై చర్య తీసుకోవాలనీ గ్రామస్తుల డిమాండ్

### కూసం రాజమౌళి పై మచ్చ వేస్తే ఊరుకోం

### గంగదేవిపల్లిలో గరం...గరం

గీసుగొండ జులై 02 మేజర్ న్యూస్ (సూర్య)ఆదర్శ గ్రామం గంగదేవిపల్లికి వచ్చిన హసన్ పర్తి ఈటిసి ప్రిన్సిపాల్ విజయనాయక్ పై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే గత మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి 2015 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గంగదేవి పల్లి గ్రామంలో గ్రామ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగదేవి పల్లి గ్రామానికి రూ.10 కోట్లు మంజూరు చేశారు.గ్రామ అభివృద్ధికి రూ.10 కోట్లలో 8 కోట్లు కార్చుకాగ మిగిలిన రూ.2 కోట్లు ప్రభుత్వ అకౌంట్లోనే జమ అయ్యాయి.కాగా 2019 లో హసన్ పర్తి లోని ఈటిసిలో డీటీఎం గా కాంట్రాక్ట్ పద్ధతిలో రాజమౌళి విధుల్లో చేరారు.కాగా ప్రస్తుతం హసన్ పర్తి ఈటిసి ప్రిన్సిపాల్ గా ఉన్న విజయ నాయక్ గ్రామాభివృద్ధి కోసం విడుదలైన రూ.10 కోట్ల రూపాయల లెక్కలు చెప్పాలని,రికార్డులు చూపించాలని అన్నారు.ఇదే విషయమై గంగదేవి పల్లి గ్రామంలోని ట్రైనింగ్ సెంటర్ లో గ్రామస్తులతో కలసి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారినిఆదేశాల ప్రకారం కూసం రాజమౌళి గ్రామస్తులతో కలసి సమావేశం నిర్వహించారు.సమావేశం నిర్వహిస్తున్న సందర్భంలో అధికారిని పొంతలేని ప్రశ్నలు వేస్తున్నారంటూ గ్రామస్తులు నిలదీశారు.దేశ స్థాయిలో గ్రామ అభివృద్ధికి ఎంతో పేరు తెచ్చిన కూసం రాజమౌళి పై నిందలు వేయడం సరైంది కాదని హెచ్చరించారు.

**కూసం రాజమౌళి – మాజీ సర్పంచ్, డిటిఎం**

గ్రామ అభివృద్ధికోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2015 లో ఆదర్శ గ్రామం గంగదేవి పల్లి గ్రామానికి గ్రామ జ్యోతి పథకంలో భాగంగా రూ.10 కోట్లు మంజూరు చేశారు.అందులో రూ.8 కోట్లు గ్రామ అభివృద్ధికి జిల్లా స్థాయి అధికారుల సమక్షంలోనే ఖర్చు చేశాం.మిగిలిన రూ.8కోట్లు ప్రభుత్వ అకౌంట్లోనే జమ అయ్యాయి.సుమారు 10 సంవత్సరాల తర్వాత హసన్ పర్తి ఈటీసి ప్రిన్సిపాల్ విజయ నాయక్ రూ.10 కోట్ల కు సంబంధించిన లెక్కలు చెప్పాలంటూ,నోటీసులు ఇస్తూ మానసికంగా వేధించినట్లు తెలిపారు.ఇదే విషయమై మంత్రి సీతక్క,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఎలాంటి ఆదేశాలు,అధికారాలు లేకున్నా తనను మాసికంగా వేధించిన అధికారిని విజయ నాయక్ పై చర్య తీసుకోవాలని ఆయన కోరారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన అధికారిపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన అన్నారు.

**ఈటీసి ప్రిన్సిపాల్ హసన్ పర్తి– విజయ నాయక్**

గంగదేవి పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు (పేర్లు చెప్పలేదు)10.కోట్ల విషయంలో రాజమౌళి అవినీతికి పాల్పడ్డారంటూ తనకు నోటి మాటలతో చెప్పారని,ఆ విషయం పై గ్రామానికి వచ్చి నట్లు



తెలిపారు.విచారణలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఆమె తెలిపారు.కాగా ట్రైనింగ్ సెంటర్ రికారడ్స్ సీజ్ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

**గ్రామస్తుల ఆగ్రహం**

దేశ,రాష్ట్ర,జిల్లా స్థాయిలో గంగదేవి పల్లి గ్రామానికి పేరు తీసుకొచ్చిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి పై హసన్ పర్తి ఈటీసి ప్రిన్సిపాల్ విజయనాయక్ తప్పుడు ఆరోపణలు చేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు.గ్రామ జ్యోతిలో భాగంగా గ్రామానికి మంజూరైన రూ.10



కోట్లలో నిధులు దుర్వినియోగం చేశారంటూ కూసం రాజమౌళి పై విజయ నాయక్ మచ్చ వేస్తున్నారని మండిపడ్డారు.విచారణలో బాగంగా..అధికారిని కూసం రాజమౌళి తో మీ వయసెంత?ఎంత వరకు చదివారు?సర్టిఫికెట్ ఉందా అంటూ అడగటంతో ప్రజలు ఆగ్రహించారు.మీరు ఏ విచారణకు వచ్చారు ఏం అడుగుతున్నారంటూ మండిపడ్డారు.గ్రామానికి కేటాయించిన రూ.10 కోట్లు వివరాలు మీకు ఎందుకు చెప్పాలి?మీకు ఏ అధికారం ఉంది? మీకు అడిగే హక్కు ఉందా అంటూ ఆగ్రహించారు.రాజమౌళి దుర్వినియోగంకు పాల్పడ్డట్టు నిరూపించాలని,లేనిపక్షంలో ఇక్కడినుండి కదలనివ్వమని భీష్మించుకున్నారు.రాజమౌళి పైతప్పుడు ఆరోపణలు చేసిన ప్రిన్సిపాల్ విజయ నాయక్ నుసస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఇదే విషయమై సీఎం,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.





## యూరియా కోసం ఆందోళన వద్దు

### జిల్లా కలెక్టర్ సత్య శారద

నెక్కొండ జూలై 2: అవసరానికి మించి రైతులు యూరియా వాడవద్దని, యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు నెక్కొండ మండలం రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బుధవారం ఆమె పరిశీలించి అక్కడ రైతులతో ముచ్చటించారు. రెడ్లవాడ గ్రామంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ప్రస్తుత వానాకాలం సీజన్ లో సరఫరా జరుగుచున్న యూరియా అమ్మకాలు, నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా పంటలకు కావలసిన యూరియాను, అందుబాటులో ఉంచుతుందని ఈ విషయంలో ఆందోళన వద్దన్నారు. రైతులు సమయానుసారం పంట దశలను బట్టి యూరియా కొనుగోలు చేయాలని, అవసరానికి మించి యూరియా ను తీసుకెళ్ళొద్దని తెలిపారు. సహకార సంఘాలు, ఎరువుల డీలర్లు పి ఓ ఎస్ యంత్రాల ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు చేయాలని,యూరియా స్టాక్ నిల్వలలో వ్యత్యాసాలు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూడదు

### లబ్ధిదారులకు వెంట వెంటనే బిల్లులు అందించాలి

### సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు (ధర్మసాగర్), జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటికి తిరిగి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వద్దకు వెళ్లి సమయానికి బిల్లులు అందుతున్నాయా, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాలను లబ్ధిదారులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లకు సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు రావడం లేదని లబ్ధిదారలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో ఎమ్మెల్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు పర్యావేక్షించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని మీకు బిల్లులు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడివో, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య

### ఓబులా కేశవపూర్ లోని జడ్పీ హైస్కూల్ ని సందర్శించిన కలెక్టర్

### డిజిటల్ భోధన తీరును, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్

### మెనూ పాటించాలని ఆదేశం

### పాఠశాల స్థాయిలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలి

### ఈసారి పదవ తరగతి ఫలితాల్లో జిల్లాకి మొదటి స్థానం రావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య, పౌష్టికాహారం అందుతుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . బుధవారం ఓబుల్ కేశవ పుర్ లోని జడ్పీ హైస్కూల్ ని కలెక్టర్ సందర్శించి 9,10 తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను,డిజిటల్ బోధన తీరును, పిల్లలకు ఏం వండి పెట్టారు అని మధ్యాహ్నం భోజన గురించి, అంగన్వాడిలో ఉన్న చిన్నారుల ప్రి ప్రైమరీ క్లాసును సందర్శించి అందులోని విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ స్వయంగా తెలుసు కున్నారు. ముందుగా 9వ తరగతి లోకి వెళ్లిన కలెక్టర్ యూనిఫార్మ్స్, నోట్ బుక్స్ అందరికి వచ్చాయా అని అడిగగా అందరికి వచ్చాయని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఇద్దరు విద్యార్థులు మాత్రం యూనిఫామ్ ధరించి లేకపోవడంతో వారిని కలెక్టర్ యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని అడగగా మేము కొత్తగా వచ్చామని చెప్పారు.కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు, ఇదివరకు ఎక్కడ చదివారు అని ప్రశ్నించగా హర్షవర్ధన్ అనే విద్యార్థి ఇదివరకు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ స్కూల్లో చదివానని ఇప్పుడు ఈ స్కూల్ కి వస్తున్నానని చెప్పారు.ఇదివరకు చదివిన ప్రైవేట్ స్కూల్లో విద్య బాగుందా,ఇక్కడ విద్య బాగుందా అని కలెక్టర్ హర్షవర్ధన్ ని అడగగా ఇక్కడే బాగుంది అని, భోజనం కూడా బావుంది అని సమాధానం ఇచ్చాడు వచ్చే సంవత్సరం 10వ తరగతి లోకి వెళ్తారు కాబట్టే ఇప్పటినుంచే అన్ని సబ్జెక్టులో మంచి మార్కులు వచ్చేలా చదవాలన్నారు.ఆ తర్వాత పదవ తరగతి క్లాస్ లోకి కలెక్టర్ వెళ్లి డిజిటల్ బోధన తీరును దగ్గరుండి పరిశీలించి దాని అవ్యశకతను విద్యార్థులకు తెలియజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాకు మూడోస్థానం లభించిందని, ఈసారి ఫలితాల్లో జిల్లాకి మొదటి స్థానం వచ్చేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఏవైనా కష్టమైన సబ్జెక్టులు ఉంటే ఇప్పటినుంచే వాటి మీద పట్టు సాధించేలా నిరంతరం ప్రాక్టీస్ చేయాలని తెలిపారు.భవిష్యత్ లో మీరు ఏం కావాలి అని అనుకుంటున్నారని ప్రతీ విద్యార్థిని ని అడిగి తెలుసుకొని ఇప్పటి నుంచే భవిష్యత్తులో ఏం కావాలో కరెక్ట్ గా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికనుగుణంగా నిరంతరం కష్టపడాలన్నారు. ఏం భోజనం పెట్టారు మెనూ



పాటించారా లేదా అనే విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. మెనూలో ఉన్నది కాకుండా పిల్లలకు వేరేది వండి పెడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం అంగన్వాడి పాఠశాలలోకి వెళ్లి చిన్నారులు ఎంతమంది ఉన్నారు, వాళ్ళ బరువు ఎత్తు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారా లేదా అడిగారు. చివరగా ప్రీ ప్రైమరీ తరగతిలోకి వెళ్లి కూడికలు, తీసివేతలను పిల్లలు ఎలా చేయగలరు అని కలెక్టర్ తెలుసు కున్నారు. కార్యక్రమం లో డిఈఓ భోజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకు అందాలి




ప్రభుత్వ పథకాల అమలులో తప్పు చేయవద్దు

టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోంది

కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులలో కేసీఆర్, కేటీఆర్ లు జైలుకు వెళ్లడం ఖాయం

కాళేశ్వరం కూలిపోవడానికి కేసీఆర్, హరీష్ రావులే కారణం

ఎట్టిపరిస్థితుల్లో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులను ఆపి తీరుతాం

సీఎం రేవంత్ రెడ్డి కృషి వల్లనే బనకచర్లకు అనుమతులు రాలేదు

వేలేరు, ధర్మసాగర్ మండలాల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




వేలేరు, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో, ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వేలేరు మండలానికి చెందిన 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 1వెయ్యి 972రూపాయల చెక్కులను అలాగే ధర్మసాగర్ మండలానికి చెందిన 71మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 71లక్షల 08వేల 236రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దరఖాస్తు చేసుకున్న 3నుండి 4నెలలలో లబ్ధిదారులకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు వేలేరు మండలంలో 1061మందికి 9కోట్ల 85లక్షల 91 వేల 750 రూపాయలు, ధర్మసాగర్ మండలంలో 2139 మందికి 18కోట్ల 67లక్షల 18వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పేద ప్రజల సంక్షేమనికి కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, సన్నాలకు 500రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని పేర్కొన్నారు. గత పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలు, వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించుకున్నారో మనందరికీ తెలుసని అన్నారు. ఆనాడు గొప్పగా లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ద్వారా 50వేల ఎకరాలకు కూడా సాగు నీరు అందలేదని, ఈ రోజు కాళేశ్వరం కుంగిపోయి, కూలిపోయే స్థితికి వచ్చిందని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మూడు పిల్లర్లే కదా బాగుచేస్తే సరిపోతుంది కదా అంటున్నారు. కానీ ఆ పని ఎవరూ చేయాలి ఇంజనీర్లు చేయాలి నిజంగా ఇంజనీర్లు చేస్తే ఇప్పుడు అది కూలిపోకపోయేదని, అన్ని మనకే తెలుసు, నా అంత తెలివి ఎవరికీ లేదు అని నీటి పారుదల ప్రాజెక్టులలో కేసీఆర్ జోక్యం చేసుకోవడం వల్లనే కాళేశ్వరం కూలిపోయిందని ఆరోపించారు. మనిషికి గుండె ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మెడిగడ్డ అంత ముఖ్యమని మెడిగడ్డ లేకుండా కాళేశ్వరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా బిఆరఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన జరుగుతున్న న్యాయ విచారణలో కేసీఆర్, హరీష్ రావు అనేక తప్పిదాలకు పాల్పడ్డారని ,కాళేశ్వరం కూలిపోవడానికి కేసీఆర్ హరీష్ రావులే కారణం అని తెలుతుందని విచారణ కమిటీ చెబుతోందని అన్నారు. ఈ విషయం ప్రజల్లోకి వెళ్లకుండా ప్రజలను తప్పుదారి పట్టించడానికి కృష్ణ, గోదావరి జలాలలో అన్యాయం జరుగుతుందని మాట్లాడడానికి కాస్త అయిన సిగ్గు ఉండాలని మండి పడ్డారు. గోదావరి పెన్నా నదుల అనుసంధానం ప్రతిపాదన గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, అప్పుడే టెండర్లు పిలిచారు పనులు ప్రారంభించారాని అన్నారు. ఇప్పుడు వాటికీ పేర్లు మార్చి గోదావరి పైన పోలవరం, కృష్ణ నది పైన బనకచర్ల లింక్ ప్రాజెక్టు అని పనులు చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టులకు నాంది పలికింది కేసీఆరే అని అన్నారు. నది జలాలపైన బేషజాలు ఉంటే తెలంగాణ, ఆంధ్రలో ఉన్న అన్ని ప్రాజెక్టులను కట్టుకోవాల్సిందే రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్ని రకాలుగా సహకరిస్తామని చెప్పిన కేసీఆర్ ఈ రోజు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ హక్కులే ముఖ్యమని, తెలంగాణకు చెందాల్సిన నది జలాలను మనం కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులను ఆపి తీరుతామని అన్నారు. దానికి సంబందించిన ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వంతో, కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి , నీటి పారుదల శాఖ అధికారులు అనేక సార్లు కలిసి విజ్ఞప్తి చేయడం వల్లనే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించిందని తెలిపారు. దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. 10ఏళ్ళు అధికారంలో ఉండి వేల కోట్లు సంపాదించుకొని, ఆ అవినీతి సొమ్ముతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చీమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందించడంలో, రాష్ట్ర హక్కులను కాపాడడంలో వెనకడుగు వేసేది లేదని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి ఎక్సెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపకరణాల అందచేత

రేగొండ,జూలై 02,మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి కొన్ని టేబుల్స్, చైర్స్ ,బెంచీలు ,వాటర్ డిస్పెన్సర్ కావాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్.హిమబిందు రేగొండ ఎక్సెల్ అసోసియేషన్ వారిని కోరడంతో స్పందించిన ఎక్సెల్ అసోసియేషన్ వారు ఇట్టి ఉపకరణాలను ఏర్పాటు చేసి బుధవారం రేగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టంగూరి మనోహర్ రెడ్డి చే అందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఆరోగ్యం, విద్యకు సంబంధించి ఎలాంటి సహాయాలు అయిన చేయడానికి నేను ఎప్పుడూ ముందు ఉంటానని తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండాల శంకర్ మాట్లాడుతూ.. రేగొండ మండల పరిధిలోని ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన



ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి మెడికల్ ఆఫీసర్ అడిగిన ఉపకరణాలను అందించడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ, గతంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ రేగొండ కి రెండు లక్షల విలువచేసే ఉపకరణాలను అందించిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సెల్ అసోసియేషన్ ఫౌండర్ కట్టంగూరి రాజేష్ రెడ్డి, అధ్యక్షుడు గుండాల శంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్.హిమబిందు, పంచాయతీ కార్యదర్శి తుల్జా రాణి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి





## భద్రకాళి చెరువు పూడిక తీత పనుల్లో అవినీతిపై చర్యలు చేపట్టాలి

### శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

హనుమకొండ, జూలై 02, మేజర్ న్యూస్ సూర్య: అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఎందుకు కేటాయించాలని, భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో అవినీతి అవినీతిపై చర్యలు చేపట్టాలని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరి కొండ మధుసూదనాచారి డిమాండ్ చేశారు. బుధవారం సిరికొండప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్ ను బుధవారం సాయంత్రం వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మీడియా తో మాట్లాడుతూ హనుమ కొండ పట్టణంలోని జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఏళ్లుగా గుడిసెల్లో నివసిస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని కచ్చితంగా అర్హులకే ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఏండ్లుగా జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి అక్కడ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో వారికే తప్పకుండా డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఇండ్ల నిర్మాణం పంపిణీ తాత్సారం జరిగినా ప్రభుత్వం మారినా లబ్ధిదారులకు అన్యాయం చేయవద్దని సూచించినట్లు తెలిపారు.ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వారందరికీ సైతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, తదనంతరం నాలాల వైండింగ్ లో ఇల్లు కోల్పోయిన వారికి సైతం డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని సూచించారు. జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ వాసులకు 100 శాతం స్థానికలు కావున వారి అందరికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని అన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో అవినీతి జరిగిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కాంట్రాక్ట్ పనుల కేటాయింపుల్లో సైతం నిబంధనలో ఉల్లంఘన జరిగిందని వివరించినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పూడికతీత కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని కోరినట్లు వివరించారు. భద్రకాళి చెరువు పనుల్లో పారదర్శకత లోపించిందని, విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పూడికతీత, భద్రకాళి చెరువు బ్యూటిఫికేషన్ రెండు పూర్తిస్థాయిలో జరగలేదని, ఇందుకోసం కేటాయించిన కోట్లాది నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, విచారణ చేపట్టాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జానకిరాములు, ముర్తజా, వినీల్ రావు, శ్రీధర్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, వీరస్వామి, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు నిర్వాసితుల సమస్యలు గుర్తుకు రాలేదా

## పుట్ట మధు అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మరు

### తాడిచర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హార్, జూలై 02 మేజర్ న్యూస్ సూర్య : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కు పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు నిర్వాసితుల సమస్యలు గుర్తుకు రాలేదా అని తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్ట మధు ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మరని అన్నారు. కిషన్రావుపల్లీ నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు అటవీ మార్గంలో రోడ్డు వేయించేది మా నాయకుడే అని అలాగే తాడిచర్ల డేంజర్ జోన్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేంది సైతం మా నాయకుడు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే శ్రీధర్ బాబు చేసే అభివృద్ధిని చూసి సంతోషించండి కానీ ప్రజలను గందరగోళానికి గురి చేయడం సరి కాదని హితవు పలికారు.



కార్యక్రమంలో కాళేశ్వరం డైరెక్టర్ బండారి నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, ఫాక్స్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, నాయకులు కేసారపు చంద్రయ్య, నర్సింగరావు, ఇందారపు ప్రభాకర్, కుంట సదానందం ముదిరాజ్, పులిగంటి అవినాష్,తాటికొండ కుమార స్వామి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## బాబా సాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ గుండు సుధారాణి



ఎనమాముల జూలై 2 మేజర్ న్యూస్ సూర్య; వరంగల్ 3 వ డివిజన్ పైడిపల్లి గ్రామం లో స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు , వరంగల్ మేయర్ గుండు సుధారాణి లు బుధవారం పర్యటించారు. ముందుగా పైడిపల్లి గ్రామ కూడలి లో ఉన్నటువంటి బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అంబేద్కర్ గారి నిస్వార్థ సేవలను కొనియాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె ఆర్ నాగరాజు , వరంగల్ మేయర్ గుండు సుధారాణికి, స్థానిక కార్పొరేటర్ జన్ను షిభరాణి అనిల్ లకు పైడిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు పుష్ప గుచ్చము అందవేసి శాలువాలుతో ఘనంగా సన్మానించారు. జై భీమ్ నినాదాలు తో హోరెత్తించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ,కార్యదర్శి లతో పాటు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ధ పెద్దన్న, జన్ను అరుణకర్, జన్ను సుధాకర్, జన్ను జాసన్, జన్ను అనిల్, జన్ను యుగంధర్, యువజన నాయకులు గొల్లపల్లి రాము జన్ను సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# వర్షంలో సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ,మేయర్ గుండు సుధారాణి



ఎనమాముల జూలై 2 మేజర్ న్యూస్ సూర్య: వచ్చే ఎన్నికల నాటికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వ లేకుండా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట నియోజవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో కొత్తగూడెం, ఎస్సీ, బీసీ కాలనీలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజ్ నీళ్లు ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానిక నాయకులు, ప్రజలు సమాచారం అందించగా బుధవారం క్షేత్రస్థాయిలో నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని తర్వగా పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తొలుత పైడిపల్లి గ్రామం లోని పలు కాలనీ ప్రజానీకం ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్సీ, బీసీ కాలనీ లో నిల్వ ఉన్న నీటినీ సందర్శించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి సమస్య పూర్తి చేసే విధంగా చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి స్కూల్, ప్రభుత్వ పాఠశాలను స3ందర్శించి శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులను పరిశీలించి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా మరమ్మత్తులు చేపిస్తానన్నారు. పిల్లలతో సరదాగా మాట్లాడి పిల్లలు తినే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్షయపాత్ర ద్వారా మరింత నాణ్యమైన భోజనం అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు, డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు.గడిచిన పదేండ్లలో చాలా కాలనీలలో డ్రెయినేజీ మరియు సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి ఆర్ అండ్ బి నుంచి నిధులను తీసుకుని వచ్చి పనులను పూర్తి చేపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికకార్పొరేటర్ జన్ను శీభరాణి, -అనిల్ కుమార్, సీనియర్ నాయకులు బుద్ధ పెద్దన్న , జన్ను అరుణాకర్ , మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్ , బిజిలి సంపత్ , కాంగ్రెస్ నాయకులు బోయినీ ఐలయ్య, రైతు రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఫోటోగ్రాఫర్స్ ఆత్మీయ సమ్మేళనం

వెంకటాపురంనూగూరు జులై 2 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుల రాకనిన్న సాయంత్రం వెంకటాపురం మండల పరిధిలోని పాలెం వాగు ప్రాజెక్టు దగ్గర వాజేడు వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా నాయకులకు మేళతాళాలతో పూలజల్లులతో ఆహ్వానించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులుఎస్ వెంకట రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రఫీలో నైపుణ్యం సాధించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుటుంబ భరోస పథకంలో అందరు చేరి వాటి ఫలాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ వెంకట రెడ్డి , ప్రధాన కార్యదర్శి రవి ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడదాసు సునీల్ . వాజేడు వెంకటాపురం స్పందన యూనియన్ అధ్యక్షులు చంద్రకళ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాగం సాంబశివరావు ఉపాధ్యక్షులు మాటూరి సతీష్, చెన్నం రాజు,దాడిశెట్టి నాగేశ్వరరావు, బొల్లె నరసింహారావు, కుప్ప సాంబశివరావు, ప్రసాద్, బన్నీ, బంధ రవి, వంకాయల రాము, చిట్యాల రవీందర్, పానెం సతీష్ అశోక్, సాయి, కిషోర్, రంజిత్ , ఆనంద్ , మనోజ్ ,తగరం భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు



## ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలి.... గుగులోతు కిషన్ నాయక్.



మహబూబాబాద్ జులై 2 మేజర్ న్యూస్ (సూర్య)సంగారెడ్డి జిల్లా పాశ మైలారం రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలోని ఒక వ్యక్తి కి ఉద్యోగం భద్రత కల్పించాలన్నారు, గాయపడిన వారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దుర్ఘటన యాజమాన్య నిర్లక్ష్యం వల్లనే జరిగిందని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

## బ్యాండ్ వాయిద్య కళాకారుల కమిటీ ఎంపిక జనగామ జిల్లా అధ్యక్షులుగాఎండిబషీర్



పాలకుర్తి జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య)జనగామ జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మహ్మద్ అఫ్జల్ (బాబు జనగాం), మహ్మద్ బడేమియా (జఫర్గడ్), అధ్యక్షులుగా మహ్మద్ బషీర్ పాషా (పాలకుర్తి గూడూరు), ఉపాధ్యక్షులుగా మహబూబ్ పాషా(ఇప్పగూడెం), కొలిపాక మల్లేషం(వడ్లకొండ), పొలిపాక పోషయ్య(ఎర్రగొల్లపాడ్), కార్యదర్శిగా యామతి సుధాకర్(ఖిలాషాపూర్), సహాయకార్యదర్శి మహేశ్(బచ్చనపేట), సహాయ కార్యదర్శి బాబుమియా( కంచనపల్లి) సహాయ కార్యదర్శి అబ్బాసలి(కొత్తపల్లి) లతో పాటు కార్యవర్గం సభ్యులుగా ఎండి అంకూస్, తేజవత్ కుమార్, ఎండి యాకూబ్,గుగులోతు శ్రీను, అన్వర్ మియా, అమీర్, సిద్దులు, జహంగీర్, వంగ శ్రీనివాస్, అయిలయ్య, కొమురయ్య, అయిలయ్య (ఘన్పూర్), రాపాక నాగరాజులు ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండి బషీర్ మాట్లాడుతూ.. జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. తనపై విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతలను వమ్ము చేయకుండా బ్యాండ్ వాయిద్య కళాకారుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

# జనగామ రోడ్లులు గుంతల మయం..



జనగామ జిల్లా ప్రతినిధి.జులై 02 (సూర్య):-జనగామ పట్టణంలో పలు రహదారులన్నీ కాలనీల రోడ్లు నీటితో గుంతలమైపోయాయి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. జనగామ మున్సిపల్ కమిషనర్ స్పందించి ఒకసారి జనగామ పట్టణం పర్యటించి గుంతలుగా ఉన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని. ఇప్పుడు పరిస్థితులపై జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు బిజెపి సీనియర్ నాయకులు కీర్తి నరసయ్య కాసుల శ్రీనివాస్ రాజేష్ ఇల్లందుల ప్రవీణ్ పండుగ నరేష్ వెంకటరెడ్డి ఇక్కడున్న పరిసర ప్రాంతాల ప్రజలు భాగస్వాములై ప్రజలకు ఈ సమస్యలపై విన్నవించారు అక్కడ ప్రమాదం జరగకుండా ఒక కర్ర నాటి ముందు జాగ్రత్తగా ఉంచిన ప్రజలు.

# టీ పీ సీ సీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు అపురూప కానుక అందించిన కాంగ్రెస్ యువనాయకుడు బుడిగె సతీష్‌గౌడ్





గూడూరు జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య): అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ గుండెలనిండా జెండా మోసిన కరడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్త పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణలోనే మొదటి స్థానంలో నిలిచి రేవంత్‌రెడ్డి మనసు గెలిచిన యువనేత భారత్ జోడో యాత్రలోనూ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి అడుగేసిన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బుడిగె సతీష్‌గౌడ్ హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ బొమ్మగాని మహేశ్‌కుమార్‌గౌడ్ ను వారి నివాసంలో కలిసి అపురూప కానుకను అందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ కలిసి ఉన్న డిజిటల్ ఆర్ట్ ఫొటో ఫ్రేమ్‌ను అందించి ఆశ్చర్యపర్చారు. తెలంగాణ రాష్ట్ర భవితకై అలుపెరుగక శ్రమిస్తున్న సూర్యచంద్రులు.. క్యాప్షన్‌తో ఉన్న ఈ ఫొటో ఫ్రేమ్‌ను టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అత్యంత ఆసక్తిగా తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్ముడు సతీష్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువనాయకుడని, పార్టీ సభ్యత్వ సమయంలో తెలంగాణలోనే మొదటి స్థానంలో నిలిచి, అందరికీ ఆదర్శంగా మారాడని అభినందించారు. మండలంతోపాటు గ్రామస్థాయిలోనూ అనేకసామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ పార్టీ శ్రేణుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు వెళ్తున్న సతీష్ లాంటి యువనాయకులు పల్లెపల్లెనా తయారుకావాలని పిలుపునిచ్చారు పార్టీ కోసం కష్టపడేవారికి తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.

# సీజన్లో వచ్చే వ్యాధులపై అప్రమత్తం గా ఉండాలి





మహబూబాబాద్ టౌన్ జులై 02 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించి వర్షాకాలపు సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రిజిస్టర్స్ రికార్డ్స్ పరిశీలించి రోజు వచ్చే ప్రజలను పరీక్షించి మందులను అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని అన్నారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ లో నిర్వహించిన మెడికల్ క్యాంపును సందర్శించి వంద మంది విద్యార్థులను పరీక్షించి ఆరుగురికి తలనొప్పి వంటి నొప్పులు జనరల్ పేన్స్ ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు, అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలని, మలమూత్రశాల గదులను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఆ కళాశాల యాజమాన్యానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిందు మాధవి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్, సూపర్వైజర్ పుష్ప లీల, స్టాఫ్ నర్స్ అనూష హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, పాక రాజేందర్, ఏఎన్ఎం పద్మావతి మరియు ఆశలు సిబ్బంది స్టూడెంట్స్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం.
### -కాంగ్రెస్ నాయకులు సంపత్ యాదవ్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 2.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యడంతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని కాంగ్రెస్ నాయకులు వీరబోయిన సంపత్ యాదవ్,కవిత అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని గంగ బజర్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను సందర్శించిన సందర్భంగా సంపత్ యాదవ్, కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రూపాయల రుణమాఫీ,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,ఉచిత కరెంటు,ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,సన్నబియ్యం పంపిణీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్ష లు,సన్న వడ్లకు రూ.500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబా నికి అందజేస్తున్నట్టు పేర్కొన్నారు.సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి.
### -స్థానిక సమరానికి సిద్ధం కండి.
### -యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండ నాగరాజు పిలుపు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.,జులై 2.కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని,స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజు కాంగ్రెస్ యువ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎలా సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని,రూ.12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని,55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ 4వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# హమాలీల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు



### వ్యాపార వర్గాలకు సమ్మె నోటీసు అందించిన హమాలీ కార్మికులు
### జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పాలకుర్తి జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య)హమాలీలందరికీ హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హమాలి వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 09న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు పాలకుర్తి వ్యాపార వర్గాలకు అందజేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తూ కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు కాలరాయపడ్డాయని.ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడికి గురి చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికద్య మం మీద. కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుందని. కులం. మతం అస్తిత్వ భావజాలంతో రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందని,కార్మిక ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తూ జాతీయస్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జులై 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షేర్ సమ్మయ్య, తోటరాజు, జి కుమార్, కత్తుల అశోక్, ఎండి మైబు, దండిగా పెద్దపురం, ఏనగతల రాజు, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మొబైల్స్ లాప్టాప్ లువాడే సందర్భంలో జాగ్రత్తలు వహించాలి.



### కొత్తగూడ ఎస్ ఐ పి. కుశకుమార్.

కొత్తగూడ, జూలై 02 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్. పోగుళ్లపల్లి పాఠశాలలో సైబర్ సెక్యూరిటీ, చైల్డ్ అబ్యూస్ %డ% డ్రగ్స్ అంశాల గురించి,ఇన్చార్జి,ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ ఆధ్వర్యం లోసమావేశంఏర్పాటు,చేయడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కొత్తగూడ ఎస్ ఐ పి .కుశ కుమార్ విచ్చేసి ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొబైల్ లేదా లాప్టాప్ ను వాడే సందర్భంలో చాలా జాగ్రత్తలు పాటించాలని తెలియని నంబర్ల యొక్క కాల్స్ ను లిఫ్ట్ చేయకూడదని తెలియని లింకుల యొక్క క్లిక్ చేయకూడదని,తెలియజేశారు ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే 1930 నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. అదేవిధంగా మహిళలపట్ల, విద్యార్థులపట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని, ఒకవేళ ఎవరైనా ప్రవర్తించినట్లయితే ఫోక్సో చట్టం అమలు చేస్తామని తెలిపారు. ఏ విధంగా యువత విద్యార్థులు డ్రగ్స్ బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వారి జీవితాలను బాగుపరచుకోవాలని ఆ క్రమంలో దేశాభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. సుమన్, డి. సుధాకర్ ఎండి. పాషామియా వి. నర్సయ్య ,ఓ. సాంబయ్య, జే. జుమ్యాలాల్, ఎం. సూరయ్య, సిహెచ్. బేబీ ,శ్రీలత, వి .మాధవి, వి.మదన్మోహన్ మరియు టీ. బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన డైరెక్టర్లు



జనగామ జిల్లా ప్రతినిధి. జులై 02(సూర్య):-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన ఎమ్మెల్యేను మర్యాదపూర్వక కలిసి. పరామర్శించిన జనగామ జిల్లా వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్లు సెవెల్లి మధు, దండిగా మహేష్, బీఆర్ఎస్ నాయకులు గుదిలియా త్రియంబకేష్.లింగాల ఘణపూర్ మండల యువజన విభాగ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి. తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థి దశ నుండి విద్యారంగ సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడురామచందర్ రావు బీజేవైఎం రాష్ట్రకార్యదర్శి మదన్లాల్ నూతన రాష్ట్ర అధ్యక్షులు చంద్రారావు ను కలిసిన ఎంపిటిసి మదన్ లాల్ .



నెల్లికుదురుజులై 2 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థి దశ నుండివిద్యారంగ సమస్యలపై గోప్ప నాయకుడు రామచంద్రరావు అని ఎంపీటీసీ, బీజేవైఎం రాష్ట్రకార్యదర్శి మదన్ లాల్ అన్నారు. బుధవారంమండలంలోనిరత్తిరాంతండా ఎంపిటిసి,బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిమదన్ లాల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన రామచంద్రరావుని హైదరాబాద్ తార్నాక లోనివారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసిసన్మానించారు.అనంతరంచరవాణిలో మదన్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రఅధ్యక్షులుగా రామచంద్ర రావు నియమించడంప్రతి కార్యకర్త హర్షిస్తున్నారని అన్నారు.తన ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి జాతీయవాదం కోసం పనిచేస్తున్ననీకార్సైన నాయకుడు,అలాంటి నాయకుడినేతృత్వంలో భారతీయ జనతా పార్టీరాష్ట్రంలో అధికారంలోకి రావడంతధ్యం అనిఅన్నారు.స్థానికఎన్నికలలో భారతీయ జనతా పార్టీయువ నాయకులు ప్రజా ప్రతినిధులు కాబోతున్నారని అన్నారు.

## పల్లాను పరామర్శించిన ధర్మసాగర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



కాజీపేట జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి యోగక్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్న హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ కోఆప్టెడ్ మెంబర్ జుబేద లాల్ మహ్మద్, మాజీ ఎంపీటీసీ బొడ్డు శోభసోమయ్య, మండల మహిళా నాయకురాల్లు కల్లెపు రాజమణి, తోకల లక్ష్మి, సురుగురి కవిత, బొడ్డు బక్కన్న తదితరులు పరామర్శించారు.

# మహాసభను విజయవంతం చేయండి....





## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలి... డా. రామచంద్ర నాయక్

మహబూబాబాద్ జులై 2 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన పార్లమెంట్, నియోజక వర్గాల సన్నాహక సమావేశంలో ఉప సభాపతి, డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ పాల్గొని మాట్లాడుతూ జూలై 4న హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ పార్టీ మహాసభకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.గత ప్రభుత్వం కంటే 10 రెట్లు అభివృద్ధిని 15 నెలలలోనే అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు.పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని,బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీల వర్గీకరణ వంటి కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని,2029 వరకు కేంద్రంగా ఉన్న అబ్జర్వర్లు ప్రతి కార్యకలాపంలో భాగస్వామ్యులవుతారని స్పష్టం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘుమయి, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శులు స్వర్ణకుమారి, సీతారాం, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా, మండల, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందిన బ్యాండ్ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి. అబ్బాస్అలీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆయన కుమారుడు ఎండి, మాశూక్ చిన్ననాటి స్నేహితులు (పదవతరగతి) బాధిత కుటుంబానికి బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితుడు మాశూక్ తండ్రి అబ్బాస్అలీ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సోమన్న, పొన్నాల శోభన్ బాబు,ముత్తోజు రాజు, ఇండ్ల సునిత,బెల్లి యుగేందర్, కమ్మగాని మధు,కమ్మగాని కుమార్,చిట్యాల మధు, ఆవిరినేని పోతనరావు, వీరమనేని గోపి రావు,రామగిరి నాగరాజు తదితరులు ఉన్నారు.

# హసన్పర్తిలో వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం.



హసన్పర్తి, జులై 2, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తి గ్రామానికి చెందిన వేల్పుల రాములు యాదవ్, గట్టమ్మ వృద్ధ దంపతులకు సహాయార్థం బుధవారం కందుకూరి కృష్ణ మూర్తి 20 వేలు ఆర్థికసహాయం అందజేశారు. కృష్ణమూర్తి చేసిన ఆర్థిక సాయం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాములు యాదవ్ గట్టమ్మ దంపతుల కుమారుడు వేల్పుల అంజి యాదవ్, కందుకూరి చంద్రమోహన్, వీసం కరుణాకర్ రెడ్డి, వేల్పుల సంపత్ యాదవ్, దాడి రాజు యాదవ్, అట్ల కరుణాకర్ యాదవ్, కొమ్ము అంజి యాదవ్, మారం కుమార్ యాదవ్, వేల్పుల రమేష్ యాదవ్, వేల్పుల మహి యాదవ్, దాడి రణధీర్ యాదవ్, తోట చిన్న సారంగం,తలకొక్కుల మల్లయ్య, మాటేటి కుమారస్వామి, సంద్రు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం లో బూత్ లెవల్ అధికారులకు శిక్షణపై కాన్ఫరెన్స్ కార్యక్రమం



పాలకుర్తి జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ లో భాగంగా పాలకుర్తి నియోజక పరిధి లో ఉన్న సహాయ ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, బి.ఎల్.ఓ,సూపర్వైజర్లు, అందరూ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఏం. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి బి ఎల్ ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని వారు కోరారు.

## పెద్ద కోడెపాక గ్రామంలో ఘనంగా బీరన్న బోనాలు



శాయంపేట, జూలై 2, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్ద కోడెపాక గ్రామంలో సంవత్సరానికి ఒకసారి వచ్చే బీరన్న బోనాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు,మహిళలు బోనాలను నెత్తిపై ఎత్తుకొని గొల్ల కురుమల ఆరాధ్య దైవంగా కొలిచే వీరన్న దేవాలయానికి డబ్బు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి గొర్రె పొడేళ్లను బలి ఇచ్చి, నైవేద్యాన్ని సమర్పించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మీ కుటుంబంలోని పిల్లాపాపలతో పాటు చల్లగా సంతోషంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలని బీరన్న దేవున్ని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో భారత జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, రవి, చిట్టి రమేష్, అమ్మ రాజు, ముజ్గిరి వేణు, అమ్మ రంజిత్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



శాయంపేట, జులై 2,మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కుల పెద్దమనుషులు మోరే రాజయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి బోనాలను ప్రతి ఏట ఇంటి వద్ద ఆడపడుచులు నైవేద్యం వండుకొని బోనాలను ఎత్తుకొని డీజే డప్పు సప్పుల్లా మధ్య ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి నైవేద్యాన్ని దేవతకు సమర్పిస్తామన్నారు.ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోరే శ్రీను,కూరాకుల రాజు, సామంతుల సురేష్, బల్ల శ్రీను, కూరాకుల సంతోష్, మోరే శ్యాంసుందర్, తుమ్మల శ్రీపాల్, బోయిన పైడి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



### రాచకొండ ఉపేందర్, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి

మహబూబాబాద్ టౌన్ జులై 02 మేజర్ న్యూస్ (సూర్య) అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు.టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో లో భాగంగా మండలంలోనిబాలికోన్నత పాఠశాల, నంది నగర్, అనంతారం, గాంధీపురం, బేతోల్, మాధవాపురం, మల్యాలతదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బాలికోన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న సిపిఎస్ రద్దు కొరకు ఒక అడుగు కూడా ముందుకు వేయకపోవడం విచారకరమన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘ కాలంగా ఉద్యోగులు పోరాటం చేస్తుంటేకేంద్ర ప్రభుత్వం అది చేయకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్) 2025 ఏప్రిల్ నుంచి అమలు చేస్తున్నదని ఈ పథకం పాత పెన్షన్ విధానానికి ఏ మాత్రం ప్రత్యామ్నాయం కాదని పాత పెన్షన్ విధానాన్ని యధాతథంగా అమలు అమలు చేయడమే దీనికి సరైన పరిష్కారం అన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం ఉన్న పెన్షన్ దారులకు కూడా నష్టాన్ని కలిగించే ఒక చట్టాన్ని గుట్టు చప్పుడు కాకుండా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని ఇప్పటికే లోక్ సభలో దానికి సంబంధించిన బిల్లును ఆమోదించడం జరిగిందని ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొంది, రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారితే పాత పెన్షన్ దారులకు కూడా తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఈ మధ్యకాలంలో సిపిఎస్ కు రద్దు కొరకు చేస్తున్న ఉద్యమాలు కొంత బలహీన పడ్డాయని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం లాంటి మొక్కుబడి కార్యక్రమాలు చేస్తే సిపిఎస్ రద్దు కాదని ఉద్యోగులు ఐక్యంగా బలమైన ఉద్యమ కార్యకరణతో సిపిఎస్ రద్దు అయ్యి వరకు పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర్లు, పి హరిణి, పి అనసూయ, జె నాగలక్ష్మి, కె గిరిజ, టి పద్మావతి,డి విజయలక్ష్మి, జి శ్వేత, మంజుల రాణి, బి మంగీలాల్, దబ్బ నరేష్, సోమ రవి, వి.ఎం.డి రఫిక్, సోమ శ్రీనివాస్, పి ధనుంజయ నాయుడు బాల్కొండ తో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్గా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందీప్ మాథుర్



కాజీపేట జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య) దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందీప్ మాథూర్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దక్షిణ కోస్తా రైల్వే (ఎస్.సి.ఓ.ఆర్) జనరల్ మేనేజర్ శ్రీ సందీప్ మాథుర్ సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1988 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్.ఎస్.ఈ (ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నలింగ్ ఇంజనీర్) కేడర్‌కు చెందినవారు. సందీప్ మాథుర్ విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన నూతన దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యే ముందు, రైల్వే మంత్రిత్వ శాఖలోని రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సిగ్నలింగ్ గా విధులను నిర్వర్తిచేవారు. సిగ్నలింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు మరియు విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సందీప్ మాథుర్ వారి ఉద్యోగప్రస్థానాన్ని ఉత్తర రైల్వేలోని అలహాబాద్ డివిజన్ (ఇప్పుడు ఉత్తర మధ్య రైల్వేలోని ప్రయాగ్‌రాజ్ డివిజన్)లో అసిస్టెంట్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్‌గా ప్రారంభించారు మరియు రైల్వే బోర్డు, ఉత్తర రైల్వేలు, ఉత్తర మధ్య రైల్వేలు మరియు ఆగ్నేయ రైల్వేలతో సహా భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌లలో వారి సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఝాన్సీ డివిజన్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్ మరియు ఉత్తర మధ్య రైల్వేలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి వంటి కొన్ని ముఖ్యమైన పదవులలో సేవలనునదించారు. వారు భారతీయ రైల్వే పరిశోధన విభాగమైన ఆర్.డి.ఎస్.ఓ లో సేవలను అందిస్తున్న సమయంలో భారతీయ రైల్వేలు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ “కవచ్” ఆమోదానికి బృందానికి నాయకత్వం వహించారు. ముఖ్యంగా, సందీప్ మాథుర్ కి మలేషియాలోని రావంగ్ నుండి ఇపో వరకు డబుల్ లైన్ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించడంలో అంతర్జాతీయ అనుభవం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ రైల్వేల సామర్థ్యాలను ప్రదర్శించినందుకుగాను ప్రశంసలు అందుకున్నారు. సందీప్ మాథుర్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, దక్షిణ మధ్య రైల్వే వివిధ శాఖలకు చెందిన ప్రధాన అధిపతులు మరియు ఇతర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైల్వే కార్యకలాపాల భద్రత ఎల్లప్పుడూ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటును నిశితంగా పర్యవేక్షించాలని మరియు రైలు కార్యకలాపాల సమయపాలనను నిర్ధారించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులతో సహా జోన్ అంతటా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నప్పుడు పని నాణ్యతను మరియు భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని జనరల్ మేనేజర్ సూచించారు. గడచిన కొన్ని సంవత్సరాల కాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ సాధించిన ప్రగతిని మరియు సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసించారు.

## చేనేత కార్మికులకు 33 కోట్ల రుణమాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## కృతజ్ఞతలు తెలియజేసిన మినిమమ్ వేజెస్ బోర్డు మెంబర్ చంద్రప్రకాష్



శాయంపేట, జులై 2,మేజర్ న్యూస్ సూర్య : చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి చేనేత కార్మికులకు అందజేసిన 33 కోట్ల రుణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందని తెలంగాణ రాష్ట్ర కనుక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి, స్థానిక భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండగా కొత్త రుణాలను మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బహిరంగ సభ విజయవంతం చేయండి

## డోర్నకల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగదీశ్



డోర్నకల్ జూలై02: మేజర్ న్యూస్ (సూర్య)జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా జూలై 04న ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు డోర్నకల్ మున్సిపాలిటి లోని అన్ని వార్డుల అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని 15000 గ్రామ స్థాయి నేతలతో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు

## ఎమ్మెల్యే నాగరాజు ఎర్రబెల్లిపై చేసిన వాస్తవాలు నిజం కదా?

## -ఎమ్మెల్యే నాగరాజును విమర్శించడం సిగ్గుచేటు

## -టీపీసీసీ మాజీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



ఎనుమాముల, జూలై 02, మేజర్ న్యూ సూర్య ఎమ్మెల్యే నాగరాజును విమర్శించడం సిగ్గుచేటని టీపీసీసీ మాజీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ కడప మహేష్ అన్నారు. బుధవారంనగరంలోని 14 డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ పై చేసిన వాక్యాలు దొరల పాలన అనడం కరెక్ట్ కాదా పాలకుర్తి ప్రజలు ఎందుకు తీర్పునిచ్చారు ఇంకా తెలవదా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమార్ స్వామి మాట్లాడడం విడ్డూరకరంగా ఉందని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదు ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ గా ఉన్నప్పుడు సహాయ సహకారాలు అందించాడని అనడం ఎలక్షన్లలో మళ్లీ టిక్కెట్ రాకపోవడం అనడం నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో కనివిని రీతిలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని మహేష్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషకరంగా ఉన్నారని ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో వర్ధన పేట గడ్డపై కాంగ్రెస్ మళ్లీ ఎగర పోతుందని మహేష్ అన్నారు

# 1999కి చెందిన ఎన్ ఐ టి డబ్ల్యూ పూర్వ విద్యార్థుల ద్వారా ఐ.ఎం.పీ.సి.టీ ప్రోగ్రాం ను ప్రారంభించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్




కాజీపేట జూలై 02 మేజర్ న్యూస్ (సూర్య) 1999కి చెందిన ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థుల బ్యాచ్ ద్వారా ఐ.ఎం.పీ.సి.టీ 99 స్కాలర్షిప్ ప్రోగ్రామ్ ప్రారంభం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం ఎన్.ఐ.టి.డబ్ల్యూ.ఏ.ఏ సహకారంతో, బి.టెక్ నేతృత్వంలోని ఉదారమైన చొరవ అయిన ఐ.ఎం.పీ.సి.టీ 99 స్కాలర్షిప్ ప్రోగ్రామ్ను ప్రారంభించడాన్ని గర్వంగా ప్రకటించింది. 1999 తరగతి. ఐ.ఎం.పీ.సి.టీ 99 స్ఫూర్తిదాయకమైన అర్థవంతమైన పురోగతి %ఇ% పూర్వ విద్యార్థుల సహకారం ు 1999 పూర్వ విద్యార్థుల బ్యాచ్ ఆర్.ఈ.సి వరంగల్ (ప్రస్తుతం ఎన్ఐటి వరంగల్) వారి ఆల్మా మేటర్కు తిరిగి ఇవ్వడానికి మరియు తదుపరి తరం ఇంజనీర్లకు మద్దతు ఇవ్వడానికి చేసిన హృదయపూర్వక ప్రయత్నం. ఈ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ ఆర్థికంగా సవాలు చేయబడిన నేపథ్యాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంది, ఆర్థిక అవరోధాలు అకడమిక్ ఎక్సలెన్స్ లేదా కెరీర్ పురోగతికి ఆటంకం కలిగించవని నిర్ధారిస్తుంది. 2025%-%2026 విద్యా సంవత్సరానికి, ప్రోగ్రామ్ వారి 2వ, 3వ మరియు 4వ సంవత్సరాల్లో ప్రవేశించే విద్యార్థులకు, అలాగే ఇటీవలి గ్రాడ్యుయేట్లకు మద్దతునిస్తుంది. స్కాలర్షిప్ క్రింది క్లిష్టమైన వర్గాలను కవర్ చేస్తుంది: ౹ ట్యూషన్ ఫీజు మద్దతు ల్యాప్టాప్ సహాయం (వ్యక్తిగత ల్యాప్టాప్ యాక్సెస్ లేని విద్యార్థుల కోసం) టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు (బాహ్య ధృవీకరణలు మరియు నైపుణ్యం పెంచే ప్రోగ్రామ్లకు మద్దతు) ఐ.ఎం.పీ.సి.టీ 99 స్కాలర్షిప్ ప్రోగ్రామ్ యొక్క అధికారిక పోస్టర్ను ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆవిష్కరించారు, సమగ్ర మరియు నాణ్యమైన విద్య కోసం పూర్వ విద్యార్థులను అర్థవంతమైన సహకారం అందించినందుకు వారిని అభినందించారు. లాంచ్ ఈవెంట్లో డీన్లు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు వైస్ ప్రెసిడెంట్, ఎన్.ఐ.టి.డబ్ల్యూ.ఏ.ఏ చంద్రగిరి శ్రీనివాస్, కార్యదర్శి ఎన్.ఐ.టి.డబ్ల్యూ.ఏ.ఏ డాక్టర్ రామ, వరంగల్ చాప్టర్ ప్రెసిడెంట్ పులి రవి కుమార్, స్కాలర్షిప్ కమిటీలో చురుకుగా పాల్గొన్న సీనియర్ అధ్యాపకులు ప్రొఫెసర్ ఆంజనేయులు మరియు ప్రొఫెసర్ శైలజ. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుబుధి మాట్లాడుతూ ప్రతిభను పెంపొందించడంలో మరియు సమానమైన విద్యావకాశాలను కల్పించడంలో పూర్వ విద్యార్థులు కీలక పాత్ర పోషించగలరని ఉద్ఘాటించారు. అతను 1999 బ్యాచ్ను తిరిగి ఇవ్వడంలో స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచినందుకు ప్రశంసించారు మరియు ఇలాంటి ప్రయత్నాలను అనుకరించాలని ఇతర పూర్వ విద్యార్థుల సమూహాలకు పిలుపునిచ్చారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి





## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

భీమదేవరపల్లి(ఎల్కతుర్తి), జూలై 02(మేజర్ న్యూస్ సూర్య):పోలీ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి వివరాలను తనిఖీ చేసి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందిని శాఖ పరమైన సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్వీకరించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ఉన్నారు.

# ఈనెల 6న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పలువురు మంత్రులు కేసముద్రం కు రాక..





### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన... బహిరంగ సభను జయప్రదం చేయండి.. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్...

కేసముద్రం, జూలై 2 : ఈనెల 6వ, తేదీన కేసముద్రం కు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేసముద్రం కు రానున్నట్లు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక గణపతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలో నిర్వహించ నున్న భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ పర్యవేక్షించి,ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు,మహమ్మద్ ఆయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, సంకేపెల్లి నారాయణ రెడ్డి,వీరన్న, మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్, మూల భూలోక రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క పై తప్పుడు వార్తలు రాయడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య

కొత్తగూడ,జూలై 02 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో మంత్రి సీతక్క పై నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన ప్రచురితాన్ని మీడియా సమావేశం లో ఖండించారు.అసలు పార్టీలో లేని నాగన్న అనే పేరుతో మీడియా ప్రకట విడుదల చేయడం వారి అవివేకానికి అర్థం పడుతుందని, నిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండే సీతక్కపై నిరాధార ఆరోపణలు చేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు.నమస్తే తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ కరపత్రం అవగాహన లేని పత్రిక ప్రజల కోసం పనిచేస్తున్న సీతక్క పై తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న విలేకరి ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని నాగన్న పేరు మీద కరపత్రం ను సృష్టించి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ప్రచారాలు చేస్తున్నారు. సీతక్క పై తప్పుడు ప్రచారం చేసే ప్రజలు సహించారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి, డీసీసీ సభ్యులు వీరనేని వెంకటేశ్వర్రావు, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్,అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్,మండల యూత్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు...



# సిగాచి రసాయన పరిశ్రమలో ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలి

### -టి జీ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్

కురవి,జులై 2 మేజర్ న్యూస్ (సూర్య):సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా నష్టపరిహారం ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలని టి జీ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ బుధవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.ఈ ఘటనలో అందరూ నిరుపేద శ్రామికులే అన్నారు.గాయాలైన వారికి నాణ్యమైన వైద్య పరీక్షలు జరిపించి వారికి 50 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్.ఇది విషాదకరమైన దుర్ఘటనకు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ విషాదం జరిగినది ముందు జాగ్రత్త ఉంటే ఇలాంటి ఘటనలు జరగకపోయేది. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా%శీ%.నిరుపేద శ్రామికులను వారి కుటుంబాలను ఆదుకోవాలని పేర్కొన్నారు.



### కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా గబ్బెట ఎల్లేష్



కాజీపేట జులై 02 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాజీపేట మండల ది కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్ట్రీస్, వర్కర్స్ యూనియన్ సభ్యులు గబట ఎల్లేష్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలు గౌరవ అధ్యక్షులు మైసారపు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా అధ్యక్షులు గబ్బెట ఎల్లేష్ మాట్లాడుతూ గతం లో అధ్యక్షుని యొక్క పనితనం, యూనియన్ పట్ల అంకితభావం, సంఘం పట్ల స్పష్టమైన అవగాహన, ఎదుటివారికి సాయం చేయాలని సేవా తత్వం మరియు పనిలో చురుకుదనం అన్ని కలగసిన నన్ను మళ్ళీ అధ్యక్షుడిని అయ్యేందుకు ముఖ్య కారణాలు అని అన్నాడు. కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్, మేస్త్రీలు యూనియన్ కూలీల కొత్త కమిటీ లో అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్, గౌరవ అధ్యక్షుని ళి9:11ృావీ, 7/2/2025ఠి% ం91 98852 21755: లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జక్కుల రవీందర్ యాదవ్కాజీపేట జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని డాక్టర్ విశ్వనాధరావు రవి నర్సింగ్ హోమ్ లో కాజీపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు క్షీరసాగర నరేష్ ఆధ్వర్యంలో ప్రముఖ నేత్ర వైద్యురాలు డాక్టర్ సుస్మిత నేతృత్వంలో నగర పేద ప్రజల కోసం ఉచిత నేత్ర మెగా క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై లాంచనంగా ఉచిత నేతల శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అదేవిధంగా ఈ సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేసి పేద ప్రజలకు అండగా నిలవాలని లయన్స్ క్లబ్ వారిని కోరడం జరిగింది. లయన్స్ క్లబ్ వారి సహకారంతో కాజీపేట అధ్యక్షులు శిరసాగర నరేష్ ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టి పేద ప్రజలకు ఉచిత నేత్ర వైద్యం అందించినందుకు అభినందించారు. డాక్టర్ సుస్మిత ఐ హాస్పిటల్ లో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర శిబిరానికి లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఆర్య, జిల్లా వైస్ గవర్నర్ సుధాకర్ రెడ్డి, జిల్లా మరోవైపు గవర్నర్ హరికృష్ణ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆర్ సి మరియు జెడ్ సి వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు కావాల్సిన పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట లైన్స్ క్లబ్ సెక్రటరీ రాజు చారి, కోశాధికారి సాల్మన్, విజయ్ కుమార్, అధ్యక్షులు గాజుల రఘు, కమటం శ్రీనివాస్, బైరి సారంగబాబు పాల్గొన్నారు.

### పెద్దపెండ్యాల మాజీ సర్పంచ్ తోట స్రవంతి అకాల మరణం బాధాకరం వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కాజీపేట జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య) ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో ప్రైవేట్ అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పెద్దపెండ్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తోట స్రవంతి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు





కేసముద్రం, జూలై 2:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీలో బుధవారం కట్టమైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిని అలంకరించి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు.అనంతరం ప్రజలు కోళ్ళు,మేకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాలనీ వాసులతో పాటు మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలు సుఖ సంతోషాల తో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మైసమ్మను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పుల ఏకాంతం, బెజ్జంకి బ్రహ్మచారి, హేమ నాయక్, మాందాటి హనుమంతు, కొమ్ము భాస్కర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్..



కేసముద్రం, జూలై 2: మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వగృహంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ ను కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ బుధవారం మర్యాదపూర్వక కలిసి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. కేటీఆర్ సేనను మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై అమలు చేసే వరకు పోరాడాలని అన్నారు.త్వరలోనే మహబూబాబాద్ జిల్లాలో కేటీఆర్ సేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు.తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా లో ఇప్పటివరకు కొన్ని కమిటీలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులు మైనల నరేష్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం...!





**ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం...!**

**-ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా**

**-ఆయిల్ పామ్ గెలల కోత పండగ- మహోత్సవం**

**-జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న**

కురవి,జులై 2 మేజర్ న్యూస్ (సూర్య ): రైతులకు ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం సంకురుతుంది అని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు.బుధవారం మండలంలోని తాల్లసంకీస గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా, ఆయిల్ పామ్ గెలల కోత పండగ మహోత్సవ కార్యక్రమం నిర్వహించి,ఆయిల్ పామ్ లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుంది, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారని పేర్కొన్నారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని అన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం,పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి %-% మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు %-% ప్రత్యామ్నాయ పంటల సాగు %-% గడప గడపకు ఆయిల్ పామ్ సాగు %-% ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు %-% ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం %-% నెలనెలా స్థిరమైన ఆదాయం %-% ఆయిల్ పామ్ తోనే సాధ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ప్రతాపనేని పుల్లయ్య, ఉపేందర్, అబ్దుల్, వెంకన్న, బుచా బానోత్, బానోత్ పూజారామ్, బానోత్ పిక్లా, బానోత్ బుజ్జి, సేవువ, ధర్మము, తోట వెర్రన్న, తోట లింగయ్య, బరిపాల రమేష్, పదిర రాజు, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు బిందు సేద్య ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ది కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా గబ్బెట ఎల్లేష్



కాజీపేట జులై 02 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాజీపేట మండల ది కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ సభ్యులు గబట ఎల్లేష్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ ఎన్నికలు గౌరవ అధ్యక్షులు మైసారపు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గబ్బెట ఎల్లేష్ మాట్లాడుతూ గతం లో అధ్యక్షుని యొక్క పనితనం, యూనియన్ పట్ల అంకితభావం, సంఘం పట్ల స్పష్టమైన అవగాహన, ఎదుటివారికి సాయం చేయాలని సేవా తత్వం మరియు పనిలో చురుకుదనం అన్ని కలగసిన నన్ను మళ్ళీ అధ్యక్షుడిని అయ్యేందుకు ముఖ్య కారణాలు అని అన్నాడు. కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్, మేస్త్రీలు యూనియన్ కూలీల కొత్త కమిటీ లో అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్, గౌరవ అధ్యక్షుని గా మైసరపు సిరిల్ లారెన్స్, ప్రధాన కార్యదర్శిగా కనకం శివకుమార్, లను కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం కొత్త లెటర్ పాడ్ ను ఆవిష్కరించారు. గత ఏడాది లాగే ఈసారి కూడా నా మీద నమ్మకం తో నన్ను ఎన్నుకున్నదుకు. కృతజ్ఞుడిని అని, అందరికీ అన్ని విధాలుగా సహాయక సహకారాలు అందిస్త అని, ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు లు చేయిస్తా అని, కార్మికుల అందరూ ఇన్స్యూరెన్స్ పాలసీ లు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ యొక్క నూతన కార్యవర్గంలో లో గౌరవ అధ్యక్షులు గా మైసారపు సిరిల్ లారెన్స్, లీగల్ అడ్వాజర్ గా మైసారపు ప్రకాష్ముఖ్య సలహాదారులు గా అల్లిబిల్లి భిక్షపతి, ఐస్కె రాజు. ఇనుగాల సతీష్, బొల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్, షేక్ జలీల్ అహ్మద్, కీర్తి సురేష్, ఉపాధ్యక్షులు దార్ల రాజ్ కుమార్, సంద్ర లాజర్, ఆవారి లక్ష్మణ్, సదిరం భిక్షపతి, సంయుక్త కార్యదర్శులు ఇల్లందుల ఐలేష్, సిర్పపల్లి శ్రీనివాసరావు, సిద్దంకి విల్సన్ రాజు, సింగారపు రమేష్, సాదినేని మల్లిఖార్జున స్వామి, మంద రాజకుమార్, సివ్వి తిరుపతయ్య, కనకం అనిల్, ఇనుగాల రాజు, గొర్రె దాసు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పెయింటర్లు మరియు వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.